ఆంధ్రప్రభ

# భవిష్యత్ సవాళ్లకు సృజనాత్మకతనే సిద్ధాంతంగా ఎంచుకోవాలి

## లెండిలో మాజీ ఏపీఐటీఏ సీఈవో చామల్ల

డెంకాడ, నవంబర్ 3 (ఆంధ్రప్రభ): లెండి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ (అటోనమస్) ప్రథమ సంవత్సరం ఇంజినీరింగ్ విద్యార్థులను ఉద్దేశించి మాజీ సీఈవో, ఆంధ్రప్రదేశ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అకాడమీ (ఏపీ ఐ టి ఏ) చామల్ల తిరుమలరావు టెక్నాలజీ వర్సెస్ హ్యూమన్ ఇంటెలిజెన్స్ అనే అంశంపై ప్రసంగించారు. సోమవారంతనప్రసంగంలొ ప్రపంచం ఈరోజు అనేక పుష్కలమైన అవకాశాలతో మెండుగా ఉంది. ఆ అవకాశాలను అందిపుచ్చుకునేందుకు సిద్ధమైన వారే విజయం సాధిస్తారు అని అన్నారు. విద్యార్థులు భవిష్యత్తు సవాళ్లను ఎదుర్కొనటానికి అవసరమైన నైపుణ్యాలు, అనుకూలత, సృజనాత్మక ఆలోచన, పెంపొందించుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని,




కెరీర్ అభివృద్ధి, ఉపాధి అవకాశాలు, భవిష్యత్తుకు తామే సిద్ధం కావడం గురించి ఆలోచనాత్మక ప్రశ్నలు అడిగి చర్చించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డా. వి.వి. రామారెడ్డి, గవర్నింగ్ బాడీ సభ్యుడు రాజీవ్ పి, వైస్ ప్రిన్సిపల్ డా. హరిబాబు తమ్మి



నేని, హెడ్స్ డా. పి.డి. శైలజా, డా. నరేష్, ఆర్ అండ్ డి డీన్ డా. శ్రీధర్ పాల్గొన్నారు. అతిథిని అభినందిస్తూ, విద్యార్థులు తమ నేర్చుకునే పద్ధతులను నూతన సాంకేతిక ధోరణులకు అనుగుణంగా మార్చుకోవాలని ప్రోత్సహించారు. అలాగేదువ్వపేటలో కమ్యూనిటీ సర్వేతో 7-రోజుల ఎన్ ఎస్ ఎస్ ప్రత్యేక శిబిరం ప్రారంభంలెండి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ ఆధ్వర్యంలో, ప్రోగ్రాం ఆఫీసర్ డా. రవి తేజ మార్గదర్శకత్వంలో నిర్వహిస్తున్న జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ప్రత్యేక శిబిరం సోమవారందువ్వపేట గ్రామంలో ప్రారంభమైంది. ఈనెల 9 వరకుకొనసాగనున్న ఈ వారాంత శిబిరం ద్వారా ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు గ్రామ ప్రజలతో సమగ్రంగా మమేకమై, వారి అభివృద్ధి అవసరాలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయనున్నారు. శిబిరం ఎన్ఎస్ఎస్ గీతంతో ప్రారంభ మవ్వగా. ఈ సందర్భంగా వారు ఇతరులకు సేవ చేయడం నా ధర్మం అనే భావనను పునరుద్ఘాటించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా. రవి తేజ, కంప్యూటర్ సైన్స్ విభాగానికి చెందిన సీనియర్ అధ్యాపకులు డా. డి. సతీష్ విద్యార్థులను నేను కాదు.. నువ్వే అనే ఎన్ఎస్ఎస్ నినాదాన్ని ఆచరణలో పెట్టాలని, నిస్వార్థ సేవా భావంతో సమాజ అభివృద్ధికి తోడ్పడాలని ప్రోత్సహించారు.

04/11/2025 | Vijayanagaram | Page : 4
Source : https://epaper.prabhanews.com

ప్రజాశక్తి
ప్రతి అక్షరం ప్రజల పక్షం

# ఎఐతో గణనీయమైన మార్పులు

ప్రజాశక్తి–డెంకాడ

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఎఐ)తో భవిష్యత్తులో గణనీయమైన మార్పులు వస్తాయని జెఎన్‌టియు జివి వైస్ చాన్సలర్ వి.వి.సుబ్బారావు తెలిపారు. లెండి ఇంజినీరింగ్ కళాశాలలో మూడు రోజులపాటు నిర్వహిస్తున్న అంతర్జాతీయ కాన్ఫరెన్స్‌లో శుక్రవారం ఆయన పాల్గొని మాట్లాడారు. సమాజంలో టెక్నాలజీ పాత్ర శ్లాఘనీయమని, అనేక మార్పులకు శ్రీకారం చుడుతుందని చెప్పారు. ప్రిన్సిపల్ వివి రామారెడ్డి, వైస్ ప్రిన్సిపల్ తమ్మినేని హరిబాబు, వి.అంజిరెడ్డి, డీన్లు జి.ప్రకాశ్‌బాబు, ఆచార్యులు, కెవై వసంత్, విభాగాధిపతులు సుబ్బరామయ్య, సతీష్, రామారావు, రాజేంద్ర, నరేష్, ప్రసాద్, వర్మ, శైలజ పాల్గొన్నారు.

Date: 2025-11-01, Edition:Vizianagaram, Pg.No: 2
Source: https://epaper.prajasakti.com

సాక్షి

# అవకాశాలను అందిపుచ్చుకోవాలి

**డెంకాడ:** జీవితంలో బాగా స్థిరపడాలనుకునే వారు వచ్చిన ప్రతి అవకాశాన్ని అందిపుచ్చుకోవాలని ఏపీ ఐటీఏ(ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అకాడమీ) మాజీ సీఈవో చామల్ల తిరుపతిరావు విద్యార్థులకు సూచించారు. మండలంలోని జొన్నాడ వద్ద ఉన్న లెండి ఇంజినీరింగ్ కళాశాలను ఆయన సోమవారం సందర్శించి, అక్కడి ఇంజినీరింగ్ మొదటి సంవత్సరం విద్యార్థులతో కాసేపు మాట్లాడారు. 'ఉన్నత లక్ష్యాలు–బంగారు భవిష్యత్'పై దిశానిర్దేశం చేశారు. ప్రతి విద్యార్థి చదువుకుంటున్నప్పుడే ఉన్నతమైన లక్ష్యాలు నిర్దేశించుకుని వాటి సాధన దిశగా అడుగులు వేయాలని తెలిపారు. అలాగే మారుతున్న సాంకేతిక ప్రపంచానికి అనుగుణంగా మనల్ని మనం మలుచుకోవాలని, ప్రపంచానికి తగిన నైపుణ్యాలు నేర్చుకోవాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ వీవీ రామారెడ్డి, గవర్నింగ్ బాడీ మెంబర్ పి.రాజీవ్, వైస్ ప్రిన్సిపాల్ టి.హరిబాబు తదితరులు పాల్గొన్నారు.



**మాట్లాడుతున్న ఏపీ ఐటీఏ మాజీ సీఈవో తిరుమలరావు**

04/11/2025 | Mana Vizianagaram | Page : 9
Source : https://epaper.sakshi.com/

విశాలాంధ్ర

# భవిష్యత్ సవాళ్లకు సిద్ధం కావడానికి సృజనాత్మకతనే అసలైన సిద్ధాంతంగా ఎంచుకోవాలి

## సీఈవో చామల్ల తిరుమలరావు



విశాలాంధ్ర-డెంకాడ : లెండి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ (ఆటోనమస్) ప్రథమ సంవత్సరం ఇంజినీరింగ్ విద్యార్థులను ఉద్దేశించి మాజీ సీఈవో ఆంధ్రప్రదేశ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అకాడమీ చామల్ల తిరుమలరావు టెక్నాలజీ వర్సెస్ హ్యూమన్ ఇంటెలిజెన్స్ అనే అంశంపై ప్రసంగించారు. తన ప్రసంగంలో "ప్రపంచం ఈరోజు అనేక పుష్కలమైన అవకాశాలతో మెండుగా ఉంది. ఆ అవకాశాలను అందిపుచ్చుకునేందుకు సిద్ధమైన వారే విజయం సాధిస్తారు," అని అన్నారు. విద్యార్థులు భవిష్యత్తు సవాళ్లను ఎదుర్కొనటానికి అవసరమైన నైపుణ్యాలు, అనుకూలత మరియు సృజనాత్మక ఆలోచన పెంపొందించుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని, కెరీర్ అభివృద్ధి, ఉపాధి అవకాశాలు మరియు భవిష్యత్తుకు తామే సిద్ధం కావడం గురించి ఆలోచనాత్మక ప్రశ్నలు అడిగి చర్చించారు. ఈ సందర్భంగా కళాశాల

Date: 04/11/2025, Edition: 100(Vizianagaram), Page: 3
Source : https://epaper.visalaandhra.com/

ఈనాడు
epaper.eenadu.net

# నైపుణ్యాలు పెంపొందించుకోండి

డెంకాడ: ఇంజినీరింగ్ విద్యార్థులు సృజనాత్మకత, నైపుణ్యాలు పెంపొందించుకోవాలని ఆంధ్రప్రదేశ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అకాడమీ మాజీ సీఈవో దామల్ల తిరుమలరావు అన్నారు. జొన్నాడ వద్ద ఉన్న లెండి ఇంజినీరింగ్ కళాశాలలో 'టెక్నాలజీ వర్సెస్ హ్యూమన్ ఇంటెలిజెన్స్' అనే అంశంపై ప్రథమ సంవత్సరం విద్యార్థులకు సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు. సదస్సుకు ముఖ్య అతిథిగా విచ్చేసిన తిరుమలరావు మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తు సవాళ్లను ఎదుర్కోవడానికి సృజనాత్మక ఆలోచనలు పెంపొందించుకోవాలన్నారు. ప్రిన్సిపల్ రామారెడ్డి విద్యార్థులు పాల్గొన్నారు.



**ప్రసంగిస్తున్న తిరుమలరావు**

Date : 04/11/2025 EditionName : ANDHRA PRADESH( VIZIANAGARAM ) PageNo : 04